రఘునాథపల్లి : అల్పాహార కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ వరలక్ష్మి

పాలకుర్తి : వావిలాల పాఠశాలలో అల్పాహారం వడ్డిస్తున్న ఎంపీపీ నాగిరెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ఎంపీపీ వరలక్ష్మి

రఘునాథపల్లి, అక్టోబర్ 6: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీపీ మేకల వరలక్ష్మి అన్నారు. మండలంలోని నిడిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని ఆర్డీఓ మురళీకృష్ణతో కలిసి ఎంపీపీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కల్గిన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య బోధిస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు దుస్తులు, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం అందించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బిర్రు లక్ష్మి, నోడల్ ఆఫీసర్ రఘునందన్‌రెడ్డి, సీడీపీఓ ఫ్లోరెన్స్, నాయకులు ఎం ఆంజనేయులు, ఉప సర్పంచ్ తానాజీ, వార్డు సభ్యులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మరో అద్భుత పథకం 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'

పాలకుర్తి : పాఠశాల విద్యార్థులకు అందించే సీఎం బ్రేక్‌ఫాస్ట్ మరో అద్భుత పథకమని ఎంపీపీ నల్లా నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో వావిలాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని జిల్లా పంచాయతీ అధికారి రంగాచారితో కలిసి ఎంపీపీ ప్రారంభించారు.ఆనంతరం హెచ్ఎం పోతుగంటి నర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మెనూ విద్యార్థుల ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందన్నారు. విద్యలో రాణించటానికి దోహదపడుతుందని తెలిపారు. చిరుధాన్యాలతో బ్రేక్‌ఫాస్ట్ తయారు చేయడం, ఆరు రోజులు వివిధ రకాల అల్పాహారాన్ని విద్యార్థులకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి నరసింహారావు, సర్పంచ్ గంట పద్మా భాస్కర్, ఎంపీటీసీ నల్లపు మౌనికా అశోక్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, మహాత్మాహెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్, తహసీల్దార్ టీ వెంకటేశం, ఎంపీడీవో అశోక్‌కుమార్, ఎస్ఎంసీ చైర్మన్ శీలా లింగయ్య, కూస కుమార్, తండా మల్లయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సంబురాలు జరుపుకొంటున్న బీఆర్ఎస్ నాయకులు

పల్లాకు టికెట్ కేటాయింపుపై సంబురాలు

తరిగొప్పుల, అక్టోబర్ 6: జనగామ ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అధిష్టానం ప్రకటించడంపై బీఆర్ఎస్ అధికార ప్రతినిధి చిలివేరు లింగం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సంబురాలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పటాకులు కాల్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దామెర ప్రభుదాస్, బుచ్చిరాజు యాదవ్, బెల్లం రాజు, భూక్యా రవి, మండల నాయకులు ఏడేల్లి శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, బట్టు సురేందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్ధేశ్వరాలయ హుండీ లెక్కింపు

బచ్చన్నపేట, అక్టోబర్ 6 : మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం శుక్రవారం లెక్కించారు. ఈవో చిందం వంశీ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఈ లెక్కింపులో పాల్గొన్నారు. రూ.2,62,453 ఆదాయం వచ్చినట్లు ఆయన వెల్లడించారు. పర్యవేక్షణాధికారి సుమతి, పూజారులు ఓం నమశ్శివాయ, సదాశివుడు, మహాశివుడు, సంగమేశ్వర్, సిబ్బంది చల్లా రాజేందరెడ్డి, మధు, భానూప్రకాశ్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానకు భూమిపూజ

దేవరుప్పుల, అక్టోబర్ 6: మండల కేంద్రంలో పల్లె దవాఖాన నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ నుంచి రూ. 20 లక్షలు మంజూరు కాగా సర్పంచ్ ఈదునూరి రమాదేవి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ నర్సింహారెడ్డి, పీఆర్ ఏఈ శ్రీనివాస్, కాంట్రాక్టర్ దేవేందర్‌రావు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు లొడంగి వెంకటేశ్వర్లు, నాయకుడు తోటకూరి కిష్టయ్య, పీఆర్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ కారుపోతుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘ భవనానికి...

సీతారాంపురంలో ప్రత్యేక అభివృద్ధి నిధులు రూ. 10 లక్షలతో పద్మశాలీ సంఘ భవన పనులకు శుక్రవారం ఎంపీపీ బస్వ సావిత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు సమ ప్రాధాన్యం ఇస్తుందన్నారు. సర్పంచ్ రెడ్డిరాజుల రమేశ్, మాజీ సర్పంచ్ బస్వ మల్లేశ్, పద్మశాలీ కుల సంఘం కార్యదర్శి కాముని కృష్ణమూర్తి, పెండెం లక్ష్మీనర్సయ్య, రచ్చ ఉప్పలయ్య, రచ్చ మార్కండేయ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బస్వ వెంకన్న, ఉప సర్పంచ్ పాషా, వార్డు సభ్యులు గణేశ్, వీరాచారి, యాదయ్య, సత్తయ్య, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

దవఖానకు భూమిపూజ చేస్తున్న సర్పంచ్ రమాదేవి

దేశ రక్షణలో ముందుండాలి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 6: దేశ రక్షణలో యువత ముందుండాలని మిలిటరీ డిఫెన్స్ చైర్మన్ ఆకుల శ్రీనాథ్ అన్నారు. శుక్రవారం స్థానిక విద్యాజ్యోతి డిగ్రీ కళాశాలలోని మిలిటరీ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొంది వివిధ విభాగాల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను సన్మానించారు. పట్టుదలతో ఏదైనా సాదించవచ్చన్నారు. దేశ సేవ చేయడానికి అకాడమీ ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దుతుందని శ్రీనాథ్ అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ థామస్ కిరణ్, ఎన్‌సీసీ, ఏఎన్ఓ పీడీ బాలశౌరి, రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ ఆఫీసర్ ఏ సాంబరాజు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌తో కరచాలనం చేస్తున్న జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి, చిత్రంలో చీఫ్ విప్ దాస్యం

కేటీఆర్‌ను కలిసిన జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

లింగాలఘనపురం, అక్టోబర్ 6 : వరంగల్ పర్యటన కోసం వచ్చిన మంత్రి కేటీఆర్‌ను జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి శుక్రవారం కలిశారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన కేటీఆర్‌ను హనుమకొండ గెస్ట్‌హౌస్‌లో జడ్పీటీసీ మర్యాదపూర్వకంగా కలిశారు.



విరాళాన్ని అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చర్చి మరమ్మతుకు 'పల్లా' రూ.లక్ష విరాళం

నర్మెట, అక్టోబర్ 6 : మండల కేంద్రంలో తెలుగు బాప్టిస్టు చర్చి మరమ్మతు కోసం రూ.లక్ష విరాళాన్ని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్ నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి చేత శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా పెద్ది రాజిరెడ్డి మాట్లాడుతూ.. చర్చి సమస్యను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించారన్నారు. క్రైస్తవ మత పెద్దలు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోసం ప్రత్యేక ప్రార్థన చేశారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, బీఆర్ఎస్వీ నాయకుడు గడపురం శశిరత్, సత్తయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ! నా క్లయింటు అగు మహ్మద్ యూసుఫ్ తండ్రి మౌలానా, వయస్సు 74 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, రఘునాథపల్లి నివాసి. ప్రస్తుత నివాసం ఇం.నం. 5-4-425, కమలానగర్, వనస్థలిపురం, హైదరాబాద్-70 గారి తరపున యిట్టి నోటీసు జారీచేయనైనది. మహ్మద్ యూసుఫ్ తండ్రి మౌలానా గారు తన స్వంత యాజమాన్య హక్కుభుక్తముతో ఉన్న భూమి ఎల్క్ట్రికల్ సబ్ డివిజన్, మెయిన్ రోడ్డు, గ్రా. & మం. రఘునాథపల్లి, జిల్లా జనగామ పరిధిలో గల భూమి స.నం. 80/బి/ఆ (0-35), 80/బి/ఆ(0-11), 330/ఎ/ఇ (0-11) చ. 33/ఎ/ఈ(0-11) కలిపి ఎ. 1-05 గుంటలు రెండు కలిపి మొత్తం ఎ. 4-23 గుంటల భూమి గలదు. 1995, 1996లలో ఖరీదు చేసి సబ్ రిజిస్ట్రార్, జనగాం కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకొని, ఆనాటి నుండి కబ్జా కలిగి ఉన్నారు. ఇట్టి భూమి స్వయం సముపార్జనతో కొనుగోలు చేసినటువంటి దానిని నా క్లయింటు అవసరాల నిమిత్తము అమ్ముజూపనైనది. కావున అట్టి భూమిని అమ్ముజూపుటకు ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్నచో, ఇట్టి ప్రకటన తేది నుండి 15 రోజుల గడువులోగా ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు. **భూమి హద్దులు:** తూర్పు: రైల్వే ట్రాకు, పడమర: హైవే రోడ్డు, ఉత్తరం: ఎడ్ల మల్లయ్య, దేవర సాయి మల్లయ్య, దక్షిణం: దేవర సాయి మల్లయ్య, విజ్ఞాన్ సొసైటీ.

ఇట్లు: **మహ్మద్ సాబిక్ అలీ, యం.యస్సీ, ఎల్.ఎల్.ఎమ్.** అడ్వకేట్స్, ఇం.నం. 4-5-59/31/ఇ, బస్టాండ్ వెనుక, జనగామ, సెల్ నం. 9392445858

ఫారం నం.URC-2

ఛాప్టర్ XXIలో పార్ట్-I క్రింద రిజిస్ట్రేషన్ గురించి నోటీసు ఇస్తూ ప్రకటన

(కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 374(b) మరియు కంపెనీస్ (ఆథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014లోని రూల్ 4(1)కి అనుగుణంగా)

1. **మెస్సర్స్ కాసం ఎత్నిక్ వేర్,** ఒక భాగస్వామ్య సంస్థ కంపెనీ లిమిటెడ్ బై షేర్స్‌గా కంపెనీల చట్టం, 2013లోని ఛాప్టర్ XXIలో పార్ట్-I క్రింద నమోదు కావచ్చునని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్‌కు దరఖాస్తు చేసిందని కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366లో సబ్-సెక్షన్ (2)కు అనుగుణంగా నోటీసు ఇవ్వడమైనది.

2. కంపెనీ ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి.

కొనుగోలు, అమ్మకం, ఎగుమతి, దిగుమతి, మర్చండైజర్లు, ట్రేడర్స్, కో-ఆర్డినేటర్స్, పంపిణీదారులు మరియు/లేదా ఇతర విధంగా అన్ని రకాల అప్పారెల్స్, డ్రెస్సెస్, దుస్తులు, అవుట్ ఫిట్స్, గార్మెంట్స్, ఫ్యాబ్రిక్స్, టెక్స్‌టైల్స్, యార్న్, ఫైబర్స్, గార్మెంట్స్ కవరింగ్స్, హోసియరీ మరియు సిల్క్ లేదా అన్ని రకాల మరియు వివరణాత్మక మర్చండైజ్ మరియు అన్ని ఫైబర్‌లు, సింథటిక్ ఆర్టిఫిషియల్ & నేచురల్ ఫైబర్స్, నైలాన్, రేయాన్, జూట్ మరియు ఏవేని ఇతర ఫైబర్స్ లేదా పీచు పదార్థాల వస్త్రాల అనుబంధ ఉత్పత్తులు, ఉప-ఉత్పత్తులు మరియు అన్ని లేదా ఏదైనా వాటికి ప్రత్యామ్నాయాలు మరియు అన్ని ఇతర ఉత్పత్తులు మరియు ఫ్యాషన్ & లైఫ్ స్టైల్ ఉత్పత్తులు మరియు యాక్సరీస్‌తో వ్యవహరిస్తుంది.

3. ప్రతిపాదిత కంపెనీ ముసాయిదా మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని డోర్ నం. 1-8-560/3,4, నక్కలగుట్ట, హనుమకొండ, వరంగల్ జిల్లా, తెలంగాణ కార్యాలయం వద్ద తనిఖీ చేసుకోవచ్చును.

4. ఈ దరఖాస్తుకు అభ్యంతరం తెలిపే ఎవరైనా వ్యక్తి తమ అభ్యంతరాన్ని వ్రాత పూర్వకంగా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, జిఎస్ఐ పోస్ట్, తట్టిఅన్నారం, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్- 500068 వారికి దాని నమోదిత కార్యాలయం వద్ద భాగస్వామ్య సంస్థకు కాపీతో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 21 రోజులలోగా తెలియజేయవచ్చును.

తేది: 07-10-2023

మెస్సర్స్ కాసం ఎత్నిక్ వేర్, సమశివాయ కాసం, శివప్రసాద్ కాసం, పుల్లూరు ప్రవంతి, సంజయ్ బోహ్రా, కాసం కేదారి, యంసాని ప్రవీణ్ కుమార్, కాసం ధనలక్ష్మి

స్టేషన్ ఘన్‌పూర్‌లో ఫైర్ స్టేషన్ ప్రారంభం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 6: డివిజన్ కేంద్రంలో శుక్రవారం శివునిపల్లిలోని బరోడా బ్యాంకు వద్ద గెస్ట్ హౌస్‌లో తాత్కాలికంగా ఫైర్ స్టేషన్‌ను యాదాద్రి డివిజన్ ఫైర్ అధికారి (డీఎఫ్ఓ) పీ జయకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, జయకృష్ణ మాట్లాడుతూ ఇక్కడ ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఎంతగానో కృషి చేశారన్నారు. రాష్ట్రంలో మొత్తం 18 ఫైర్ స్టేషన్లను శుక్రవారం ప్రారంభించారని వెల్లడించారు. ఇక్కడ ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల స్టేషన్ ఘన్‌పూర్ మండలం, జఫర్‌గఢ్ మండలం, చిల్పూర్ మండలాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అగ్ని ప్రమాదాలు, వరదలు, విపత్తు సమయంలో తమ సిబ్బంది సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే 87126 95344, 87126 95346 సెల్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని రజినీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డి, వార్డు సభ్యుడు బూర్ల విష్ణు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఏడీఎఫ్ఓ అశోక్ కుమార్, ఎస్ఎఫ్ఓ కే మధూకర్, షోయాబుల్లా, సీహెచ్ శ్రీరాములు, సాయిదీపక్, ఎల్ఎఫ్‌లు లింగయ్య, సైదయ్య, డీఓపీ శేఖర్, మధు, గ్రామస్తులు పాల్గొన్నారు.

డివిజన్ కేంద్రంలో ఫైర్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న డీఎఫ్ఓ జయకృష్ణ